

రుద్రారంలో ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, పక్కన జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

# కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి

- కాలె యాదయ్య హ్యాట్రిక్ విజయం ఖాయం
- జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

షాబాద్, నవంబర్ 22: తెలంగాణ రాష్ట్రాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండలంలోని నాగరగూడ, తాళ్లపల్లి, రుద్రారం, నాగరకుంట, హైతాబాద్, మద్దూర్ గ్రామాల్లో స్థానిక జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న ప్రతిపక్షాలకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో రాష్ట్రంలో సీఎంగా కేసీఆర్, చేవెళ్లలో ఎమ్మెల్యేగా కాలె యాదయ్య హ్యాట్రిక్ విజయం సాధించనున్నట్లు స్పష్టం చేశారు. జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రభుత్వం పనులు చేసింది కాబట్టే...ధైర్యంగా ఓటు అడుగుతున్నామని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు కాలె యాదయ్య ఆశీర్వదించాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల ప్రశాంతి రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మాజీ జడ్పీటీసీ మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు శేరిగూడెం వెంకటయ్య, నక్క శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు కొలన్ ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు దేశమళ్ల ఆంజనేయులు, మండల కో-ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, సహకార సంఘం మాజీ చైర్మన్ ఈదుల నర్సింహులుగౌడ్, డైరెక్టర్లు యాదయ్య, దేవేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు కావలి మల్లేశ్, ఈదుల కృష్ణాగౌడ్, బండ స్వర్ణలత, జయమ్మ, పెంటయ్య, ఎంపీటీసీలు గుత్తి సునీత, జముకమ్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**డాక్యుమెంట్ పోయినది**

JANAGAMA UMADEVI W/o JANAGAMA ASHOK అను నేను ఇం.నెం.4-65/3/B, సాయిబాబ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లాలో నివాసం ఉంటున్నాము. మా యొక్క ఇల్లు Shift చేయుచుండగా నా యొక్క రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ 7880/2008 పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నంబరుకు సంప్రదించగలరు.
Cell: 9704529817

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**CHANGE OF NAME**

★ I, JADDU PRASHANTH, R/o. H.No. 1-10, Reddypuram, Irwin, Madgul, Rachakonda-Rangareddy-509 321, T.S. Changed My Name as JADDU PRASHANTH REDDY, S/o. Jaddu Rayapu Reddy.
NT-313023

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



భవన నిర్మాణ సంఘం నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న దేవేందర్‌యాదవ్

కొత్తూరు : బీఆర్ఎస్‌తోనే కొత్తూరు అభివృద్ధి సాధ్యం అని కొత్తూరు మున్సిపాలిటీ ప్రజలు నమ్ముతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన భవన నిర్మాణ సంఘం, కర్రోళ్ల నరసింహ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, సభ్యులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి దేవేందర్‌యాదవ్ బీఆర్ఎస్ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొత్తూరు భవన నిర్మాణ కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎండీ జాఫర్, కార్యదర్శి అల్లాడ యాదయ్య, కోటేశ్వర్‌రావు, వెంకటేశ్, ఐ శ్రీనివాస్, భిక్షపతి, రామచంద్రయ్య, ఏసు మేస్త్రీ, యాదయ్య, రాములు, మస్తాన్, రమేశ్, రామచంద్రి, కొమరయ్య ఉన్నారు.

# గడపగడపకూ గులాబీ శ్రేణులు

- మరింత అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన



నందిగామలో ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ గణేశ్ తదితరులు

మొయినాబాద్ :ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా మండల పరిధిలోని శ్రీరాంనగర్, వెంకటాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంత రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్, బీజేపీల మోస పూరిత విధానలను వివరించారు. కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ మనోజ్‌కుమార్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, కృష్ణమాచారి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని తోలుకట్టా గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రవీందర్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ బిలాల్, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి తదితరులు, నక్కలపల్లి గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దారెడ్డి వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకుడు అంజయ్యగౌడ్ ప్రచారం చేశారు.

### అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

చేవెళ్లటౌన్ : అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి మరో మారు ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్, అనిల్, శ్రీకాంత్, సత్యనారాయణ, రవి, కుమార్ పాల్గొన్నారు.

**షాబాద్** : బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు కొలన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చందనవెల్లిలో కాలె యాదయ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదే విధంగా మండలంలోని దేవునిగడ్డ, రుద్రారం, రేగడిదోస్వాడ, మక్తగూడ, కొమరబండ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, సతీశ్, కృష్ణ, రాములు, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశ్ పాల్గొన్నారు.

### వార్డుల్లో కదిలిన గులాబీ సైన్యం

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్‌లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని ఆయన కోడలు బిందు ఓటర్లను కోరారు. మున్సిపాలిటీలోని 20వ వార్డులో కౌన్సిలర్లు కొందూటి మహేశ్వరి, కృష్ణవేణి, మాజీ కౌన్సిలర్ రెటికల్ మీనాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని 28వ వార్డు గాంధీనగర్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమన్నారు. కాంగ్రెస్, బీజేపీల మాయమాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రచారంతో వార్డులు గులాబీ మయంగా మారాయి. 16వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పిన్నమోని గోపాల్, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, విజయ, నాయకులు శ్రీనివాస్, బాలాజీఉదయ్, విశ్వం, వేణుగోపాల్, రాఘువేందర్‌రెడ్డి, రమేశ్, ప్రదీప్, శ్రీశైలం, సత్యం, అభిలాష్, శ్రీకాంత్, చరణ్,కోఆప్షన్ సభ్యులు కిశోర్, పద్మస్టీఫెన్ పాల్గొన్నారు.



మొయినాబాద్: తొలుకట్టా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్, కార్యకర్తలు

**చేవెళ్ల మండలంలో..**

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల మండలంలోని 37 గ్రామ పంచాయతీలు, అనుబంధ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కాలె యాదయ్య తరపున ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకుల ప్రచారం ఊపందుకున్నది. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరించి అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ మాలతి, వైస్ ఎంపీపీ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, వనం మహేందర్ రెడ్డి, బాల్‌రాజ్, రాములు, నరేందర్ గౌడ్, మాణిక్యరెడ్డి, రైతు బంధు నాగార్జు రెడ్డి పాల్గొన్నారు.

### హ్యాట్రిక్ విజయం అందించాలి

కొత్తూరు : కారుగుర్తుకు ఓటు వేసి అంజయ్య యాదవ్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలని కౌన్సిలర్ సోమ్లానాయక్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తండాలో ఆధ్వర్యంలో అంజయ్యయాదవ్‌కు మద్దతు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రవినాయక్, బాలూ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష


నందిగామ : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు శ్రీరామ రక్ష అని జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



షాద్‌నగర్‌టౌన్: 20వ వార్డులో బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటేయాలని మహిళా ఓటర్‌ను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కోడలు బిందు, కౌన్సిలర్లు



షాబాద్ : చందనవెల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు కొలన్ ప్రభాకర్‌రెడ్డి



చేవెళ్లరూరల్: ఎన్కేపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వనం మహేందర్‌రెడ్డి తదితరులు



కొత్తూరు తండాలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ సోమ్లానాయక్, రవినాయక్